జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 17 సెప్టెంబర్ 2025

పేజీలు : 10



## బినామీ పేరున అక్రమ భూములు

**అసైండ్ భూముల్లో రాజ్యమేళుతున్న అనామకుడు**

**అసైన్డ్ భూములకు పట్టాలపై అనుమానాలు**

**కోట్లాది రూపాయల భూములు పత్తిరాజు పేరున దొడ్డిదారిన రిజిస్ట్రేషన్.?**



# త్వరలో అదిలాబాద్ డిసిసి అధ్యక్షుడి నియామకం

## అడుగులు వేస్తున్న టిపిసిసి

## అదిలాబాద్ డిసిసి అధ్యక్ష పద వికి లైన్ క్లియర్

## పాత కాపులను మళ్లీ చేర్చుకు న్న అధిష్టానం

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ క మిటీ అధ్యక్షుడి నియామకం కోసం ఆ పార్టీ అధిష్టానం లైన్ క్లియర్ చేసింది. గత కొంత కా లం నుంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని పెండింగ్ లో పెట్టింది. డిసిసి అధ్యక్ష పద వికి అభ్యర్థి లేకపోవడం వల్ల ఇంతకాలం అధిష్టానం మౌనం గా ఉండిపోయింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాల కు డిసీసీ పదవులు భర్తీ చేసినప్పటికీ కేవలం ఆదిలాబాద్ డిసిసిని భర్తీ చేయకుండా పెం డింగ్ లో ఉంచింది. అదిలాబా ద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని బీసీలకు లేదా మైనారి టీలకు ఇవ్వాలని ఆ పార్టీ మొ దటి నుంచి యోచిస్తుంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న తరుణంలో అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని సైతం బీసీలకు ఇవ్వాలని యోచన లో ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మ డి జిల్లాలో మంచిర్యాల, నిర్మ ల్, ఆసిఫాబాద్, జిల్లాలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవులను గతంలోని భర్తీ చేసింది. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రె స్ కమిటీ అధ్యక్ష పదవిని సై తం భర్తీ చేసేందుకు పలు మా ర్లు ప్రయత్నించి చివరికి దానిని వాయిదా వేస్తూ వచ్చింది. జి ల్లా కాంగ్రెస్ - మిగతా3లో

## వర్షాలు కురుస్తునందున గ్రామీణ ప్రాంతాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలు

**లక్ష్మన్ చందా, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)** లక్ష్మన్ చందా మండలం ధర్మారం గ్రామం లో వైద్య శిబిరం నిర్వహిస్తూ, జ్వరం తో బాధపడుతున్న వారి నుండి రక్త నమూనాలు సేకరిస్తూ డ్రైడేను జరుపుతూ పారిశుధ్య లోపము,కలుషిత నీరు,దోమల వలన , వివిధ రకముల వ్యాధులు, ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి వీటిని నిరోధమే నివారణ కన్నా మంచి మేలైన పద్ధతి అని ఆరోగ్య సహాయకుడు శివకృష్ణ గౌడ్ తెలుపుతూ, గృహము యందు మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, డెంగ్యూను అరికట్టే విధంగా నివాస ప్రాంతంలో ఉండే ఖాళీ డబ్బాలు, టైర్లు, కొబ్బరి చిప్పలు, రోళ్లలో నీరు నిలువ ఉండకుండా పొడిగా ఉండేటట్లుగా వారానికి ఒకసారి డ్రై డే ను పాటించాలని, మూతలు ఉంచిన ఆహార పదార్థాలు తినాలని, వ్యాధి లక్షణాలు గురించి సకాలంలో ఆరోగ్య సహాయకులను వైద్యాధికారిని సంప్రదించాలని నిరుపయోగంగా ఉన్న వస్తువు లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత లో భాగంగా ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ఇండ్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త కళ్యాణి, పంచాయతీ సెక్రెటరీ జి మేఘన రెడ్డి,ఆశ కార్యకర్త నవనీత పాల్గొన్నారు.



# త్వరలో అదిలాబాద్ డిసిసి అధ్యక్షుడి నియామకం

-మొదటిపేజీ తరువాయి

కమిటీకి అధ్యక్ష ప దవి కోసం గతంలో అనేక మం ది సీనియర్లు పోటాపోటీగా ప్ర యత్నించారు. ఇంకా ప్రయ త్నం చేస్తూనే ఉన్నారు. ఈ డి సి సి అధ్యక్ష పదవిని దక్కించుకునేందుకు నా వరకు చెందిన తెలంగాణ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మొదటి వరుసలో ఉన్నారు. ఆ తర్వాతే వరుసలో ఇటీవలే గత అసెంబ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీలో చేరిన కంది శ్రీనివాసరెడ్డి కూడా రెండవ వరుసలో నిలిచారు. వీరిద్దరి మధ్య డిసిసి అధ్యక్ష పదవి కోసం పోటాపోటీ ఏర్పడింది. గతంలో ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ఆదిలాబాద్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశా నికి వచ్చిన నేపథ్యంలో డిసిసి అధ్యక్ష పదవి పై కసరత్తును చేసింది. అయితే సరియైన అ భ్యర్థి లేకపోవడం వల్ల అధ్యక్ష పదవిని నియామకం వాయిదా వేసింది. గత ఎన్నికల ముందు కొందరు సీనియర్ నాయకులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాల కు  పాల్పడ్డారనే నేపంతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన కాంగ్రెస్ పార్టీ మధ్యలో వారిని పార్టీలో మళ్లీ చేర్చుకునే ప్రయత్నం జరిగిన ప్పటికీ వారి చేరికను కొందరు వ్యతిరేకించడం వల్ల తిరిగి వా రి చేరిక వాయిదా వేసింది. అప్పటినుంచి డిసిసి అధ్యక్ష పదవి కోసం జిల్లాలో ఆ పార్టీకి అభ్యర్థి కరువయ్యాడు. ఉమ్మడి జిల్లాలోని నిర్మల్ కొమరం భీమాసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలకు డిసిసి అధ్యక్ష పదవులను భర్తి పూర్తి చేసినప్పటికీ అదిలాబాద్ డిసిసి ని మాత్రం పెండింగ్ లో పెట్టారు. ప్రస్తుతం నిర్మల్ లో శ్రీహరి రావు జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతుండగా మంచిర్యా ల జిల్లా అధ్యక్షులుగా మంచి ర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సతీమణి కొక్కిరాల సు రేఖ కొనసాగుతున్నారు. కొము రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అ ధ్యక్షులుగా ఎమ్మెల్యే ప్రేమ్ సా గర్ రావు సోదరుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు కొనసాగు తున్నారు. ఈ ముగ్గురు కూడా ఒకే వెల్మ సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్ల ఆ దిలాబాద్ ను బీసీలకు లేదా మైనారిటీలకు కేటాయించాల న్నది పార్టీ అధిష్టానం నిర్ణయం. ఆదిలాబాద్ డిసిసి పదవి కో సం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కంది శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గోక గణేష్ రెడ్డి తదితరులు తీవ్ర ప్రయత్నాలు జరిపారు. అయితే మధ్యలో జి ల్లా అధ్యక్ష పదవిని బీసీ సా మాజిక వర్గానికి చెందిన సీని యర్ నాయకుడు భజార్ హ త్నూర్ మండల జెడ్పిటిసి స భ్యుడు మల్లెపూల నర్సయ్యా ను నియమించే అవకాశాలు కనిపించాయి. కానీ కొందరు పార్టీలోని నాయకులు వ్యతి రేకించడం వల్ల ఆయన నియా మకం వాయిదా పడింది. మొ దట్లో డిసిసి అధ్యక్ష పదవిని ఇ స్తామని నిర్ణయించిన పిసిసి చి వరికి ఆయనకు జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ పదవిని అం టగట్టింది. ఆ తర్వాత ఆది లాబాద్ డిసిసి అధ్యక్ష పదవిని గిరిజనులకు ఇవ్వాలని అధి ష్టానం నిశ్చయించింది. జిల్లా కాంగ్రెస్ పార్టీలో గిరిజనులు అంతగా సీనియర్ నాయకులు లేకపోవడం వల్ల గిరిజనులకు ఇవ్వలేకపోయింది. గిరిజనులు గా ఉన్న సీనియర్ నేతలు అంతా ఇటీవలే కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారే. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ సోయం బాపూరావు డిసిసి పదవి ఇవ్వాలని అప్పట్లో అధిష్టానం యోచించి అయితే సోయం కు ఇస్తే వ్యతిరేకత వచ్చే అవకాశాలు ఉన్నాయని భావించి తిరిగి ఆ పదవిని భర్తీ చేయడంలో వా యిదా వేసుకుంది. అయితే ప్రస్తుతం జిల్లా అధ్యక్ష పదవి కోసం సరైన అభ్యర్థి లేకపోవ డం వల్ల ఆ పార్టీ ఇంతకాలం క సరత్తును జరిపింది. మైనార్టీ నుంచి లేదా బిసి సామాజిక వర్గానికి డిసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని పార్టీ అధిష్టానం ని ర్ణయించినట్లు తెలుస్తోంది. త్వ రలో అదిలాబాద్ డిసిసి పద విని భర్తీ చేసే యోచనలో అధి ష్టానం నిమగ్నమై ఉన్నట్లు స్ప ష్టమవుతుంది. తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ వచ్చి అనంతరం రాష్ట్రంలో నామినేటెడ్ పద వులతో పాటు పార్టీ సంస్థాగత పదవులను సైతం భర్తి చేయ డంలో వేగంపెరిగింది. కొత్తగా టిపిసిసి అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ గౌడ్ కు కేటాయించి సంస్థాగత పదవులు అన్నింటి ని భర్తీ చేయడంలో నిమగ్న మైంది. స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపి స్తున్న నేపథ్యంలో ఆ లోపే భర్తీ చేసే యువచనలో అధిష్టానం ఉన్నట్టు తెలుస్తోంది. అదిలా బాద్ డిసిసి అధ్యక్ష పదవి ఇం త కాలం ఖాళీగా ఉండడం ప ట్ల పార్టీ కార్యకర్తలు, నాయకు లు తీవ్ర నిరాశ నిస్పృహాలను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని జిల్లాల డిసిసి అధ్యక్ష పదవులని భర్తీ చేసిన తర్వాతనే స్థానిక సంస్థ ల ఎన్నికలకు వెల్లాలని  అధి ష్టానం నిర్ణయించినట్లు తెలు స్తోంది. ఆదిలాబాద్ తో పాటు నిర్మల్, కొమరంభీం ఆసిఫాబా ద్, మంచిర్యాల, జెడ్పి చైర్మన్ పదవుల పై పార్టీ అధిష్టానం దృష్టి సారించినట్లు స్పష్టమవు తుంది. ఉమ్మడి జిల్లాలోని అ న్ని జడ్పి స్థానాలను దక్కించు కునే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది. గత అ సెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చి మ జిల్లాలో కేవలం ఒకే ఒక ఎమ్మెల్యే స్థానంను దక్కించు కుంది. అయితే ఈసారి స్థానిక సంస్థలపై అధిష్టానం గురిపె ట్టింది. ఇందులో భాగంగానే గ తంలో పార్టీ నుంచి వెళ్లిన వా రందరినీ తిరిగి పార్టీలో చేర్చు కుంటుంది.

## గౌడ సంఘం నూతన కార్యవర్గం



**కడెం, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)** మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘం కమిటీని ఎన్నుకున్నారు. లిం గాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడిగా బొంగు చిన్న వెంకన్న, కో శాధికారిగా పంజాల రాజు గౌడ్, కమిటీ సభ్యులుగా గుగ్గిళ్ళ బుచ్చ గౌడ్, బొంగు లక్ష్మీపతి, మర్రిపల్లి ర మేష్, పెగ్గర్ల రామ గౌడ్, బట్టి నారాయణ గౌడ్,గాజర్ల రాజే శ్వర్ గౌడ్, కవ్వాల బక్కన్న, పెగ్గర్ల నారాయణ గౌడ్, భజగోని రాజ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు బొంగు చిన్న వెంకన్న మాట్లాడుతూ గౌడ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని, ఎ వరికి ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని తెలిపారు.

## నూతన తహశీల్దార్ కు సన్మానం.



**సారంగాపూర్,సెప్టెంబర్ 16, (ప్రజాజోతి)** మండల తహశీల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సంధ్యారాణి ని మంగళవారం మండల బీజేపీ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అద్యక్షులు కాల్వ నరేష్, నాయకులు వడ్డే రాజేందర్ రెడ్డి,చంద్ర ప్రకాష్ గౌడ్,చెన్నే రాజేశ్వర్,మంతెన గంగారెడ్డి, సామల వీరయ్య,సాధురామ్ రెడ్డి,కరుణా సాగర్ రెడ్డి, పథని నర్సయ్య, మానుపూరి నారాయణ,బడిపోతన్న,చిన్నయ్య,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్,ఐఐటి అదనపు తరగతు లకు ఎలాంటి అనుమతులు లేకున్నా లక్ష రూపాయల ఫీజు

**ఆ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి**

**పిడి ఎస్ యు జిల్లా ఉపాధ్య క్షుడు కొముర రాజేష్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16,( ప్రజా జ్యోతి)** ఎలాంటి అనుమతులు లేకు న్నా రూ లక్షలు వసూలు చేస్తు న్న ప్రైవేటు విద్యా సంస్థలు పై చర్యలు తీసుకోవాలని పిడిఎ స్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొ ముర రాజేష్ డిమాండ్ చేశా రు. అదిలాబాద్ జిల్లాలో గల ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళా శాలలో యాజమాన్యం ఫీజు లు వసూలు చేస్తున్న, ఎంసెట్, నీట్, ఐఐటి, అదనపు తరగ తులకు ఎలాంటి అను మతు లు లేకున్నా లక్ష రూపాయల ఫీజు తీసుకుంటూ విద్యార్థులు జీవితాలతో  చెలగాట మాడు తున్నాయని, అధికారులు వాటి దోపిడీ పై ఏ మాత్రం దృ ష్టి సారించడం లేదని అన్నారు. విద్యా వ్యాపారం చేస్తున్న వారి పై వెంటనే చర్యలు తీసు కోవా లని జిల్లా ఇంటర్మీడియట్ అధి కారి గణేష్ జాదవ్ ని కోరారు. మంగళవారం డి ఐ ఓ ని కలిసి ఒక వినతి పత్రం అందజేశారు. లేని పక్షంలో ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం ఆ ధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్య మం ఉధృతం చేస్తామని హె చ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్కాలర్ షిప్ లు విద్యార్థులకు  చెందవలసి న ఆర్ టి ఎఫ్ డబ్బులు అడ గడం కాలేజీ యాజమాన్యాలు మానుకోవాలని, కాలేజీ యాజ మాన్యం ఎం టి ఎఫ్ మాత్రమే కాలేజీలకు చెందిన  ఇంటర్మీడి యట్ అధికారి చర్యలు తీసు కోవాలని డిమాండ్  చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కొముర రా కేష్, నాయకులు కొమర అరు ణ్ కుమార్, గౌతమ్ తదితరు లు పాల్గన్నారు.

## భారీ వర్షాలకు కడ్తాల్ గ్రామం లో పెద్ద చెరువు కట్ట తెగి పొలంలోకి దూసుకువస్తున్న నీటి ప్రవాహం



**సోన్, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)** సోన్ మండలం కడ్తల్ గ్రామంలోని పెద్ద చెరువు కట్ట మంగళవారం గండిపడడంతో కట్ట తెగిపోయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు తూము వద్ద కట్ట బలహీన పడటంతో పాటు, సోమవారం రాత్రి కురిసిన వర్షానికి తూము వద్ద గండి ఏర్పడి కట్ట పూర్తిగా తెగిపోయింది. దీంతో చెరువులోని నీరంతా దిగువ ఉన్న ప్రాంతానికి పంట పొలాల్లోకి ప్రవహించి రైతులకు నష్టం చేకూర్చింది. చెరువులోని చేప పిల్లలు పంట పొలాల్లోకి కొట్టుకపోవడంతో  50 లక్షల వరకు నష్టం వాటిల్లిందని మత్స్యకారులు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు.

# నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 16 ,( ప్రజాజ్యోతి ). జిల్లాలో విద్యాబోధనలో ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు బుధవారం సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రంలోని సిటీ కన్వెన్షన్ ఆవరణలో నిర్వహించే ఈ గురుపూజోత్సవానికి అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్ తెలంగాణ శాసన మండలి సభ్యులు దండె విఠల్,అంజిరెడ్డి, కొమురయ్య ,శాసన సభ్యులు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ , జిల్లా కలెక్టరు అభిలాష అభినవ్, ఎస్పీ జానకి శర్మిల, ఐఎఎస్ అధికారులు ఫైజన్ అహ్మద్, కిషోర్ కుమార్ ,అజ్మీర సాకేత్ తదితరులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .

# కుర్చీఆర్జీకి కలెక్టరు స్పందన

**దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేత**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 16 ,( ప్రజాజ్యోతి ). నిర్మల్ పట్టణ కేంద్రంలోని కురన్నపేట్ కాలనీకి చెందిన దివ్యాంగురాలు అర్చన వీల్ చైర్ కోసం వీల్ చైర్ కోసం సోమవారం ప్రజా ఫిర్యాదులో కలెక్టర్ కు అర్జీ పెట్టుకుంది. దీనికి వెంటనే జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ స్పందిస్తూ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఆ నేపథ్యంలో మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగుల, మాత, శిశు సంక్షేమ, వయో వృద్ధుల సిబ్బంది మధుసూధన్ వీల్ చైర్ బాధితులరాలికి అందచేశారు. ఇందులో నాయకులు ఇసాక్ అలీ, గంగారాం, లక్ష్మి తదితరులు ఉన్నారు.

# వాగులో ఇసుక తీస్తున్న మిషన్ ట్రాక్టర్ ఇంజన్ పట్టివేత



లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) మండలంలోని వడ్యాల్ గ్రామంలో గల వాగు నుండి కొందరు వ్యక్తులు ఇసుక తీస్తున్నట్లు సమాచారం అందగానే మంగళవారం రోజున ఆర్ఐ నరేందర్ పోలీసులతో వాగు వద్దకు వెళ్లి ఇసుక తీసే మిషన్, ట్రాక్టర్ ఇంజన్ ను సీజ్ చేసి లక్ష్మణ చాంద పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

# నేడు ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు ఒక్క అతిథులు వీరే

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** నేడు ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వేడుకలకు ప్రభు త్వం ప్రత్యేక ముఖ్య అతిథుల ను పంపిస్తోంది. ఈ సందర్భం గా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో అధికారులు ఏర్పా ట్లు పూర్తి చేశారు. ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అతిథిని పంపించ దానికి ప్రభుత్వం ఏర్పాట్లు చే సింది. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టరేట్ లో జరిగే వేడు కలకు హాజరై త్రివర్ణ పథకాన్ని ఎ గురవేయనున్నారు. ఇందు లో భాగంగా ఆదిలాబాద్ కు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కొమరం భీమ్ ఆసీఫాబాద్ జిల్లా కు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బం డ ప్రకాష్, మంచిర్యాల జిల్లాకు ప్రభుత్వ సలహాదారు హర్కార్ వేణుగోపాలరావు, నిర్మల్ కు రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సి రిసిల్ల రాజయ్యలు హాజరు కా నున్నారు. ఈ సందర్భంగా వా రు జిల్లా కలెక్టరేట్ లో జరిగే వేడుకలకు హాజరవుతారు.

# ఆ కన్నతల్లి కలలు కాటికి

-పండంటి బిడ్డకు జన్మనిచ్చి పరమాత్ముని దగ్గరికి
-తన బిడ్డకు గోరుముద్దలు తినిపించకుండానే
-ఆ బిడ్డ కన్నతల్లి ప్రేమకు దూరం
-కలిసి వేసే కన్నీటి గాథ
-ప్రసాసవించిన రెండు రోజుల కే తల్లి మృతి, శిశువు క్షేమం



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** పండంటి కొడుకుకు జన్మని చ్చి న రెండు రోజులకే ఓ తల్లి పర లో కానికి వెళ్లిన ఘటన పలు వురి ని కంటతడి పెట్టిస్తోంది. అల్లారి ముద్దులు అప్పుడే మొ దలై వందేళ్లు పూర్తి చేసుకున్న ఓ తల్లి దీన గాథ ఒకటి వెలు గు చూసింది. పండంటి బాబు కు జన్మనిచ్చిన ఆ తల్లి కానరా ని లోకాలకు వెళ్లిపోయింది. బాబుకు జన్మ నిచ్చిన తల్లి శి శువు ప్రేమానురాగాలు చూడ క ముందే కన్నుమూసింది. ఆ తల్లి పండంటి బాబును ఆప్యా యతగా పెంచుతాను అనుకుం ది అంతలోనే పరలోకానికి వెళ్లి పోయింది. కన్నతల్లి ఎవరో ఇం కా చూడలేని ఆ నవజాత శిశు వు పుట్టిన రెండు రోజుల కే తల్లి ని కోల్పోయిన ఈ దీన గాథ కు సంబంధించిన వివరా లు ఇలా ఉన్నాయి. సిరికొండ మండలం మారు మూల బీం పూర్ గ్రామానికి చెందిన తోడ సం ఏత్మభాయి(20) ప్రసవం తర్వాత మృతి చెందడం విషా దాన్ని నింపింది. ఏత్మబాయి కి గత 12న పురిటి నొప్పులు రా వడంతో ఆమెను ఇంద్రవెల్లి ప్ర భుత్వ ఆసుపత్రికి తర లించా రు. ఆ ఆసుపత్రిలో పండంటి బాబుకి జన్మ నిచ్చింది. రెండు రోజులు అక్కడే ఆసుపత్రిలో చికిత్సలు జరిపి 14 న ఆసు పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఇంటికి వెళ్ళిన తర్వాత తీవ్ర మైన తలనొప్పి రావడంతో తి రిగి 108 ద్వారా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించా రు. రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సా యంత్రం మృతి చెందినట్లు గ్రా మస్తులు తెలిపారు. రిమ్స్ లో సమయానికి చికిత్స అందక పోవడం వల్లనే ఆదివాసి గిరి జన మహిళ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించా రు. ఆ బిడ్డకు న్యాయం చేసేది ఎవరు, కన్న తల్లిని తెచ్చి ఇ వ్వగలరా ఈ సమాజం ప్రభు త్వం, ఈ ప్రశ్నకు సమాధానం లేని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలి పోవడమేనా? ఇంకా ఆదివాసి పేదలకు ఆధునిక వై ద్యం అందని ద్రాక్షగానే మిగిలే నా, ఇంకెన్నాళ్లు ఆదివాసులు అందుబాటులోకి వైద్యం నోచు కోకపోవడం 79 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో బయట ప్ర పం చానికి తెలియని ఇటువంటి మరణాలు ఎన్నో గిరిజన స మాజం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తు న్నది.


# ప్రశస్త యాప్ తో దివ్యాంగుల గుర్తింపు సమన్వయకర్త ప్రవీణ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 16 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలోని దివ్యాంగులను గుర్తించి ప్రశస్త యాప్ లో నమోదు చేయాలని జిల్లా సమన్వయకర్త ప్రవీణ్ అన్నారు. పట్టణంలోని జుమ్మరాత్ పేట్ పాఠశాలలో మంగళవారం ప్రత్యేక ఉపాధ్యా యులకు దివ్యాంగుల ప్రోత్సహకలపై శిక్షణ నిర్వహించారు .జిల్లా వ్యాప్తంగా 1830 దివ్యాంగులను గుర్తించామన్నారు. వారికి అందించే ఉపకరణాలు, ప్రోత్సాహకాలను అందిం చడానికి కృషి చేస్తున్నామని వివరించారు .ప్రశస్త యాప్ ద్వారా వీరిని గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు . ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బ్యాంకు అకౌంట్లను తెరిపించాలని తెలిపారు .అర్హులకు అన్ని సదుపాయాలు వినియోగించు కర్నూలు సహకరించాలని సూచించారు .కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవిబాబు,ఆర్పీలు రాజశేఖర్ , విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పక డ్బందీగా పోషణ్ బి, పడాయి బి కార్యక్రమం

**ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత**



కడెం, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి): ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ బి పడాయి బి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత తెలి పారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పోషణ్ భీ పడాయ్ భీ కార్య క్రమం పై 3 రోజుల శిక్షణ కార్య క్రమంలో భాగంగా కడెం మండ లంలోని పెద్ద బెల్లాల్ రైతు వేది కలో మంగళవారం కడెం, దస్తు రాబాద్ రెండు మండలాల అంగ న్వాడీ టీచర్లకు ఐసిడిఎస్ సిడి పిఓ శ్రీలత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా అంగన్వాడి స్కూల్ కు వ చ్చే పిల్లల పెరుగుదల, అంగ న్వాడి కేంద్రాలలో పిల్లలకు అందించే పౌష్టికాహారం, ప్రీ స్కూల్ విద్య పట్ల అంగన్వాడి టీచర్ల కు స్క్రీన్ పై వివరించి అవగా హన కల్పించారు. అన్ని అంగన్ వాడి సెంటర్లలో పోషణ్ భీ పడాయ్ భీ కార్యక్రమాన్ని పక డ్బందీగా అమలు చేయాలని సూచించారు. విద్యా సేవల నాణ్యత పెంపొందించడానికి పో షణ్ భీ పడాయ్ భీ ఎంతగానో దోహదపడుతుందని సిడిపిఓ శ్రీలత సూచించారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్లు షహనాజ్ పర్వీన్, రాధ, అంగన్వాడి టీచర్లు తదిత రులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

తెలంగాణ సాయుధ పోరాటం లో ఆదిలాబాద్ వాసుల నేప థ్యం

డాక్టర్ 2 విజయ్ కుమార్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రజలు1948 వరకు హైదరాబాద్ సంస్థానంలో ఫ్యూ డల్ జమీందారుల మీద, రజా కార్ల రాక్షసత్వం మీద, నైజాం సైన్యం పైన తెలంగాణలోని అసంఖ్యాకులైన స్త్రీ, పురుష లు చేసిన తిరుగుబాటు చారి త్రాత్మకం. తెలంగాణలో సా యుధ పోరాటం ఆనాటి రై తాంగానికిది చావు బతుకుల పోరాటం. హైదరాబాద్ పట్ట ణం మరియు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో స్త్రీ, పురుష లకు కొత్త ఆశలను కల్పించి వారిని కూడా తలలోకి లాక్కు న పోరాటం అది. సంస్కృతి కమైన అనిచివేత నుండి, మూ ఢత్వాలు నుండి అజ్ఞానం నుం డి విముక్తి అనేది నాడు పోరా టంలో కనిపించిన కొత్త ఆశ.

**తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థ:**

నిజాం రాజ్యంలో భూస్వామికి భూమి మీదే కాక ఆ భూమిని ఆశ్రయించుకుని బ్రతికే ప్రతి మ నిషి మీద హక్కు ఉండేది. పెద్ద భూస్వాములుగా తెలంగాణ లో జమీందారులు రైతులను, స్త్రీ, పురుషులను, పిల్లలని తే డా లేకుండా తమ సొంత ఆస్తి గా పరిగణించే వాళ్లు. ఆ వ్యవ స్థలో స్త్రీలు పురుషుల కంటే రె ట్టింపు భాదలు అనుభవించా రు. భూ స్వామి ఏ స్త్రీ మీద న్నా మోజుపడ్డంటే ఆమే అత నికి లొంగి పోవాల్సిందే. ఒక స్త్రీ వివాహం చేసుకుంటే మొ దటి రాత్రి భూస్వామ్యతో గడ పాల్సిన పరిస్థితి ఉండేది. ఆడ బాపలుగా, బానిస స్త్రీలుగా భూస్వామి అవసరాల్ని అతని కుటుంబ అవసరాన్ని తమ చా కిరీతో తీర్చవలసిందే. భూ స ర్వే ఒప్పందంలో పన్ను వసూ లు దేశ్ ముఖ్, దేశాయి, సర్ దేశాయి అనే దళారుల అరా చకాలు అనేకం. జాగిరి ప్రాం తంలో (సంస్థానాలు, మఖ్తా, సర్ఫ్-ఏ-కాస్) ప్రాంతంలో ఈ అధికారులు భూమిని దున్ను కున్నా రైతుల్ని మోసం చేసి త మ పేరు పైన సొంత ఆతి పరు లయ్యారు.

**వెట్టి చాకిరి:**

జాగీరు ప్రాంతంలో, ఖాల్సా ప్రాంతంలో ఇది ఘోరంగా ఉం డేది. చాకలి, మంగలి, కమ్మరి వంటి కుల వృత్తులు, కులాల వారు భూస్వాములకు జీతం లేకుండా ఉచితంగా పనిచేసే వారు. ప్రభుత్వాధికారులు గ్రా మంలోకి వచ్చినప్పుడు వారికి కావలసిన సేవలన్ని గ్రామ ప్రజ లు ఉచితంగా అందించినటు వంటి పరిస్థితులు ఉండేవి.

**సమాజ పరిస్థితులు:**

ఉర్దూ ప్రభుత్వాధికారిక భాష నిజాం రాజ్యంలో తెలంగాణ ప్రాంతంలో హిందువులు కోటి పైననే ఉన్నప్పటికీ భాషాపర మైన, సంస్కృతి పరమైన హ క్కులు లేవు. నాడు పత్రికలు అసలే లేవు, పౌర హక్కుల ప్ర సక్తే లేదు. ప్రభుత్వ అనుమతి లేకుండా బహిరంగ సభలు పె ట్టడానికి వీలులేదు. విద్యార్థుల కార్యకలాపాలు నిషేధించడ మైనది.

**ఆదిలాబాద్ ప్రాంత యోధుల పాత్ర:**

తెలంగాణ సాయుధ పోరాటం లాంటి, రైతంగ సాయుధ పోరా టంలో ఆదిలాబాద్ జిల్లా యో ధులు కీలక పాత్ర పోషించారు. ఆదిలాబాదు, ఆసిఫాబాద్, తాంసి, బోథ్, నిర్మల్, సిర్పూర్, చెన్నూరు మొదలైన ప్రాంతాల్లో రజాకారులకు వ్యతిరేకంగా పో రాట దళాలుగా ఏర్పడ్డారు. క ష్టాల రామకృష్ణ, రాకిషన్ శా స్త్రి, పోతుగంటి పోశెట్టి, దాది శంకర్, బాసెట్టి గంగారం, కు మార స్వామి, వన్నేల హను మంతు, సదాశివ్, మురళీధర్ రావు, దేవన్న, ఎల్లన్న, శివన్న, సి.శంకర్రావు, గొల మొండి, పి. రాజారెడ్డి, చరణ్ దాసు, గోవర్ధ న్ శాస్త్రి, కిష్టన్రావు, చిలక దేవ న్న, రంగనాథ్ రావు, దేవురి శే షగిరిరావు లాంటి వారెందరో వారి యొక్క ఆధ్వర్యంలో ద ళాలు స్వతంత్రంగా, అలాగే క మ్యూనిస్టు పార్టీ పోరాటం లో పాల్గొన్నారు. అటు బొగ్గు కార్మి కులు శేష గిరిరావు నేతృత్వం లో గెరిల్లా దళాలు ఉద్యమాని కి ఊపిరిల్లువుతాయి. 1948 సె ప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినంగా భారత సైన్యం ఆపరేష న్ పోలోతో భారత దేశంలో క లవడంతో నిజాం హైదరాబాద్ రాజ్య ప్రజలకు సంపూర్ణ వి ముక్తి లభించి భారత దేశ త్రివ ర్ణ పతాకం రెంట్ రెపలతో భార తదేశంలో ఒక భాగమైనది.

## ఖాళీ స్థలాలు.. సమస్యలకు నిలయాలు

-ఖాళీ ప్లాట్లు జనానికి అగచాట్లు

-అపరిశుభ్రతతో అవస్థలు

-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-బోథ్ గ్రామ పంచాయతీ ఈవో అంజయ్య

**బోథ్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో గల పలువురు ఖాళీస్థలాల యజమానులకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి అంజయ్య నోటీసులను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య తెలుపుతూ మండల కేంద్రంలోని ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితువు పలికారు. ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉంచుకోవడంతో పలు సమస్యల వ్యాధులకు నిలయంగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఖాళీ స్థలాలలో చెత్త వేయడం మూలంగా కంపు గా మారి దోమల వ్యాప్తి చెంది పలు రోగాలకు దారి తీయవచ్చని చెప్పారు. ముఖ్యంగా ఖాళీ స్థలాల బరువున నివసించే ఆవాసాల జనాలు వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సాయి నగర్ కాలనీలోని పలువురు ఖాళీ స్థలాల యజమానులకు నోటీస్ లను అందజేసినట్లు పేర్కొన్నారు.

## తెలంగాణ విముక్తి దినోత్సవం ప్రతీ ఒక్కరూ జరుపుకోవాలి

**ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్**



**ఇచ్చోడ, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** బ్రిటిష్ కాలంలో సంస్థానాధిప లు వారికి కప్పం కడుతూ సం స్థానాలు నడిపిన నిజాం నవా బు కాలం నుండి విముక్తి పొం దిన దినోత్సవం గా సెప్టెంబర్ 17న తెలంగాణ విముక్తి దినో త్సవం సందర్భంగా ప్రతీ ఒక్క రూ జరుపుకోవాలని ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గో డం నగేష్ అన్నారు. మంగళ వారం ఇచ్చోడ లో బిజెపి మం డల పార్టీ కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు కాంగ్రె స్ కమ్యూనిస్టు పార్టీలు తెలం గాణ విముక్తిని కోరుకున్నప్ప టికీ ఇప్పుడు ఓట్ల రాజకీయా ల కోసం తెలంగాణ విముక్తి ది నోత్సవాన్ని మర్చిపోయారని అన్నారు. ఈ సందర్భంగా న రేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజక వర్గ పరిధిలో ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేశారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీని తగ్గించడంతో సామాన్య ప్రజల పై భారం తగ్గిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానం దం, బిజెపి రాష్ట్ర పార్టీ కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి రాజు, ని యోజకవర్గ ఇన్చార్జ్ కన్వీనర్ కదం బాబారావ్, మండల పా ర్టీ అధ్యక్షులు రమేష్, నాయకు లు మాధవ్ అమ్టే, కొత్త శంకర్, భీమ్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, పాండు తదితరులు పాల్గొన్నా రు.

# వరద నష్టం పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి త్వరగా నివేది కలు పంపాలి





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఏర్పడిన వ రద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బ తిన్న రహదారులు, తదితర వాటి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ప్రతిపాద నలు రూపొందించి త్వరిత గ తిన ప్రభుత్వానికి సమర్పించా లని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. వరద ప్రభావితం పై సమీక్షించేందు కు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మున్సిపాలిటీ , నీటి పారుదల శాఖలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో వరదల ప్రభావంతో ప్ర జలు ఎదుర్కొంటున్న సమస్య లను తక్షణం గా పరిష్కరించేం దుకు తాత్కాలిక, శాశ్వతచర్య ల పై సుదీర్ఘంగా అధికారుల తో చర్చించారు. ముఖ్యంగా మావల చిన్న చెరువు, ఖానా పూర్ ట్యాంక్ నుండి నీరు మి తిమీరిన నేపథ్యంలో ఏర్పడిన సమస్యలను కలెక్టర్ సవివరం గా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నీటిపారుదల, మున్సిపాలిటీ శాఖల అధికా రులను సంయుక్తంగా వరద ప్ర భావిత ప్రాంతాలను పరిశీ లిం చి, తగిన ప్రతిపాదనలను సి ద్ధం చేసి వీలైనంత త్వరగా ప్ర భుత్వానికి సమర్పించాలని ఆన్నారు. ఈ సందర్భంగా పవ ర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వా రా అధికారులు కలెక్టర్ కు వివ రించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, ఇరిగేషన్ అధికారి విఠ ల్, తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు



**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల లక్ష్మీనగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో హిందీ దివస్ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులు గొప్ప హిందీ కవులు సూరదాస్,కబీర్ అలాగే తులసీదాస్ వేషధారణలో నాటికను ప్రదర్శించి హిందీ సాహిత్య గొప్పతనాన్ని చాలా బాగా వివరించారు. ప్రధానోపాధ్యాయుడు హిందీ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించారు. సోషల్ మీడియా విద్యార్థులపై ఎలా ఎక్కువ ప్రభావం చూపుతుందో దీనిపై విద్యార్థులు మైమ్ రోల్ ప్లే చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్లు నాగరాజు జయశ్రీ,ప్రిన్సిపాల్ అయూబ్,డీన్ శ్యామ్, ఇంచార్జిలు అనగమాత కృష్ణవేణి,హిందీ ఉపాధ్యాయులు సఫియా, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కోసం అనుమతులను ఇప్పించాలి

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వినతి పత్రం**



**మంచిర్యాల 16,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రం మంచిర్యాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కోసం అనుమతిని ఇప్పించాలని శివాజీ విగ్రహ సదన సమితి నాయకులు అధ్యక్షులు,కర్ణకంటి రవీందర్ శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహ సాదన సమితి ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు వినతి పత్రం ఇచ్చారు . శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని శివాజీ విగ్రహ సదన సమితి తరపున మనవి చేస్తున్నామన్నారు. శివాజీ మహారాజు హిందూ సామ్రాట్ ముఖ్యంగా యువతకు ప్రేరణామూర్తి. ఆయన స్ఫూర్తిదాయక జీవిత గాథను స్మరించుకొని మన తరాలకు తెలియజేయడం కోసం విగ్రహం ఏర్పాటు అవసరమని అన్నారు .విగ్రహ ఏర్పాటు కోసం కొన్నేళ్లుగా ప్రయత్నం చేస్తున్నప్పటికి అనుమతులు ఇవ్వడం లేదని, కావున మీరు కేంద్రం ప్రభుత్వం ద్వారా అనుమతుల కోసం ఈ విషయంపై దృష్టి సారించి, శివాజీ మహారాజ్ విగ్రహంను మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేతకాని కులానికి ప్రాధాన్యత కలిపించి అభివృద్ధి కోసం కృషి చేస్తాను .నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ లో మాట్లాడాతాను

**కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**





**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** నేతకాని కులానికి ప్రాధాన్యత కలిపించి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తా నన్నారు .నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ లో మాట్లాడాతానని కార్మిక మైనింగ్ శాఖ మంత్రి హామీ ఇచ్చారు మంచిర్యాల సున్నం బట్టి వాడలో 100 ఫీట్ రోడ్ లో గల నేతకాని సాంస్కృతిక కమ్యూనిటీ హాల్ భవన విస్తరణ కు కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు భూమి పూజ చేశారు .నేతకాని సంఘ సభ్యుల అభ్యర్థన మేరకు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పందించి ఎంపీ లాడ్స్ నుంచి 50 లక్షల నిధులు మంజూరు చేశారు .50 లక్షల నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపిన నేతకాని సంఘం నాయకులు,కమిటీ సభ్యులు ఎం పికి ధన్యవాదాలు తెలిపారు . మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మంచిర్యాల్లో నేత కానీ భవనానికి నిధులు కేటాయించడం జరిగిందని, నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు అయితే ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చనని అన్నారు . చెన్నూరు నియోజకవర్గం లో నేత కానీ సంఘాలకు అత్యధిక నిధులు కేటాయిస్తానని, రిజర్వేషన్ కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కొరతానని తెలిపారు .ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ, నేతకానీ బదులు నేట్కానీ అని కులం విషయం లో స్పెల్లింగ్ మిస్టిక్ పడిందని, ఈ విషయం పై పార్లమెంట్ లో మాట్లాడతానని, ఈ మిస్టిక్ తో నేతకానీ కుల సంఘం చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారని, అందరం కలసి ఉంటేనే జీవితం లో విజయాన్ని సాధిస్తామని మా తాత కాక ఎప్పుడూ చెప్పేవారని, ఎస్సీలకు కాంట్రాక్ ఇవ్వాలని అధికారులను కోరినలు తెలిపారు .

## రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 16 ,( ప్రజాజ్యోతి ).** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు హాజరయ్యేందుకు జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను, ఆర్ %డ%బి వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రేపటి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లపై వాకబు చేశారు.

## ధర్నాలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ధన్యవాదాలు



**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** బొగ్గు విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ పెంపు, విశ్రాంత ఉద్యోగులకు,అధికారులకు ఒకే రకమైన వైద్య విధానం అమలు పరచాలని కోల్ కత్తా లోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు సోమవారం నాడు ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు కోల్ కత్తా లో పాల్గొన్న కోల్ పెన్షనర్స్, మరియు మంచిర్యాల, హైదరాబాద్, వరంగల్, గోదావరి ఖని, కొత్తగూడెం, భూపాల్ పల్లి లో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన వారందరికీ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ధన్యవాదాలు తెలిపారు.

## పెయింటింగ్ కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నిక



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక ఠాగూర్ స్టేడియంలో పెయింటింగ్ కార్మిక సంఘం నూతన కార్యవర్గ సభ్యులను పట్టణ కార్మిక సంఘం సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షులుగా సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, అధ్యక్షులుగా బత్తుల మినయ్య, ఉపాధ్యక్షునిగా బత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి సిహెచ్ రవి, కోశాధికారి గోరంట్ల వెంకటస్వామి, ఆర్గనైజర్ ఆవుల శ్రీనివాస్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ని పులిమడుగు, గద్దరాగడి, ఆర్కే వన్, జోడు పంపులు, శివాలయం ఏరియాలో సభ్యత్వం తీసుకున్న పెయింటర్స్ తో పనులు చేసుకోవడానికి వీలు కనిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెయింటర్స్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వము ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలంటూ

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా







తాండూర్, సెప్టెంబర్ 16 :( ప్రజాజ్యోతి) పెండింగ్ లో ఉన్నఫీజు రీయింబర్స్మెంట్ నిధులు, విడుదల చేయాలంటూ తెలుగులో తాండూరు మండలంలో జూనియర్ కళాశాల మంజూరు చేయకపోతే రానున్న ఎలక్షన్లో విద్యార్థుల శక్తి ఏంటో చూపిస్తాం అని తాండూరు మండల కేంద్రం ఐబిలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్వీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బడికల శ్రావణ్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల ఎంతో మంది విద్యార్థులు నష్టపోతున్నారని, విద్యార్థులు తల్లిదండ్రులు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఉందని అలాంటి విద్యార్థులు మేనేజ్మెంట్ ఫీజులు భరించకపోవడం వల్లనే స్కాలర్షిప్ పై ఆధారపడి ఎంతోమంది విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను అరిగోసలు పెడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఇంటర్, ఉన్నత విద్యాసంస్థలైనటువంటి డిగ్రీ, పిజీ ఎంబీబీఎస్, ఎంబీఏ, ఫార్మసీ, బిఈడి, ఇంజనీరింగ్ విద్యాసంస్థలు, వృత్తి విద్య కోసం సంబంధించిన విద్యాసంస్థలు అన్ని కూడా ఏక తాటిపైకి వచ్చి స్కాలర్షిప్ విడుదల అయ్యేంతవరకు కళాశాలలు మూసివేస్తామని చెప్పున్నారని పేర్కొన్నారు. అంటే ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది అని దుయ్యబట్టారు. అంతేకాకుండా విద్యార్థులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఇక్కడ ఎన్నికల సమయంలో తాండూరు మండలానికి జూనియర్ కళశాల తీసుకువస్తాను అని మాయ మాటలు, అబద్దపు హామీ మరిచిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇప్పటి వర కళాశాల మాట ఎత్తకపోవడం వలన ఈ మండలంలోని ఎంతో మంది విద్యారులు ఇంటర్ విద్యకు దూరం అవుతుందని తెలిపారు, వెంటనే ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇచ్చిన హామీ మేరకు జూనియర్ కళశాల ప్రారంభించక పోతే నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించి, జిల్లాలో ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అదే విధంగా రానున్న ఎలక్షన్ లో విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి తాండూరు మండల అధ్యక్షుడు శ్రీకాంత్, బెల్లంపల్లి పట్టణ బీఆర్ఎస్వి అధ్యక్షుడు ఆడెపు అరుణ్, సీనియర్ నాయకుడు జాడి పోశం, కిష్టఫర్, అడువాల సత్యనారాయణ, చింటూ, కాటం రాకేష్, రిజ్వన్, చోదన్, ప్రశాంత్, సరిష్, అక్రం, జుబేర్, ఇమానుఎల్, కైఫ్, రంజిత్, శివ శంకర, చరణ్, వినయ్, కుమార్, బీఆర్ఎస్వి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గత సంవత్సరం లాగానే లెక్కలు తారుమారు చేస్తూ అంకల గారడితో లాభాలను తక్కువ చూపెట్టే ప్రయత్నం




**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు**

మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): గత సంవత్సరం లాగానే లెక్కలు తారుమారు చేస్తూ అంకల గారడితో లాభాలను తక్కువ చూపెట్టే ప్రయత్నం యాజమాన్యం ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి కుట్ర చేస్తున్నారని, అందుకనే గత సంవత్సరం యొక్క ఆడిట్ షీట్లు ఇప్పటివరకు విడుదల చేయలేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్ ) నాయకులు ఆరోపించారు . ఈ సంఘం సమావేశం లో వారు మాట్లాడుతూ, 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలను తెలియపరచకపోవడం దుర్మార్గమని, గత సెప్టెంబర్ నెల 24 న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మీటింగ్ జరిగినప్పటికీ వాస్తవ లాభాలను తెలియపరచక పోవడం పలు అనుమానాలతో పాటు భారీ ఎత్తున కుట్ర జరుగుతుందని భావించవచ్చున్నారు వాస్తవానికి ప్రభుత్వ రంగ సంస్థలు పబ్లిక్ సెక్టార్లు క్రిందకు వచ్చే పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆర్థిక సంవత్సరంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆ పరిశ్రమ ఉత్పత్తి, ఉత్పాదకత ల లాభ నష్టాలను తెలియపరచాల్సి ఉంటుందని , కానీ సింగరేణిలో విచిత్రం ఏమిటంటే ఆరు నెలలు గడిచిన వాస్తవాలను ప్రకటించకపోవడం వింత ప్రక్రియగా మిగిలిపోయిందన్నారు ఈ ఆర్థిక సంవత్సరానికి వచ్చిన నికర లాభాలను ప్రకటించకుండానే సిఎస్ఆర్ , డిఎంఎఫ్టి , ఎస్ఎంఎఫ్టి నిధులను యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా నిబంధనలకు వ్యతిరేకంగా ప్రకటిస్తున్నదన్నారు రెండు రోజులు క్రితం తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల గాను 146.70 కోట్ల రూపాయలను సింగరేణి యాజమాన్యం , రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అంతేకాకుండా సిఎస్ఆర్ నిధుల కింద సింగరేణికి సంబంధంలేని సివిల్ ప్రిపేర్ అభ్యర్థులకు , స్కిల్ డెవలప్మెంట్ శిక్షణకు కోట్లాది రూపాయలను నిబంధనలు విరుద్ధంగా ప్రకటించడం జరిగినదని, ఈ గణాంకాలను పరిశీలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25) సుమారుగా అక్షరాల 6393 కోట్ల రూపాయలు లాభాలు వచ్చినట్టుగా స్పష్టంగా అర్థం అవుతుందన్నారు . కావున యాజమాన్యం వెంటనే ఈ వాస్తవ లాభాలు 6393 కోట్ల రూపాయలను ప్రకటించి నికర లాభాల నుంచి 35 శాతం లాభాల వాటను వెంటనే ప్రకటించి సత్వరమే ఉద్యోగులకు అందజేయాలని అలాగే దసరా సెలవు అక్టోబర్ రెండో తారీకు నుంచి మూడో తారీకు కు మార్చాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నదన్నారు . లేనియెడల త్వరలోనే హైదరాబాద్ నగరంలోని సింగరేణి భవన్ ను ముట్టడిస్తామని తద్వారా గౌరవ న్యాయ స్థానాలను ఆశ్రయించైనా సరే కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ , మాజీ ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్ , సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య , కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ , కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్దేశిత కార్యాచరణను చేపట్టాము

**సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్, ( ఐఎన్టియుసి ) సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు**




మంచిర్యాల/నస్పూర్ , 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్దేశిత కార్యాచరణను చేపట్టి నట్లు సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్, ( ఐఎన్టియుసి ) సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు ప్రకటించారు సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో, నస్పూర్ ప్రెస్ క్లబ్లో సింగరేణి కార్మికుల సమస్యలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యూనియన్ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు ఎదురు చూస్తున్న లాభాల వాటా (బోనస్) కోసం తమ యూనియన్ శ్రేణులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాయన్నారు యూనియన్ సెక్రటరీ జనరల్, రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి జనకి ప్రసాద్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ప్రజా వ్యవహారాల సలహాదారు వేం. నరేందర్ రెడ్డి ల తో ప్రత్యేక సమావేశాలు జరిపిన విషయాలను తెలిపారు తమ యూనియన్ ప్రత్యేక విన్నపాల ద్వారా, దసరాకు ముందే లాభాల వాటా చెల్లించే ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉందని ఆశాభావం వెలిబుచ్చారు. సింగరేణి సీఎండీ ఎన్. బలరాం ఐఆర్ఎస్ తో కూడా ప్రత్యేకంగా సమావేశమై, కార్మికుల లాభాల వాటా ముందుగానే ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. అలాగే కార్మికుల 15 ప్రధాన సమస్యల పరిష్కారానికై కృషి చేసిన విషయాన్ని స్పష్టంగా వెల్లడించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటి యుసి పై తీవ్ర విమర్శలు చేశారు. కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్న జెసిసి సమావేశాన్ని ఆ యూనియన్ నాయకులు బహిష్కరించడం వల్ల, కార్మికులు సస్యలు పరిష్కారానికి నోచకోక తీవ్రంగా నష్టపోయారని, సమస్యల పరిష్కారంలో అసమర్థత చూపించి, ఆ నేతలు కార్మికులను నట్టేట ముంచారని ఆరోపించారు. ఏఐటియుసి నాయకుల నైతికతారాహిత్యాన్ని ఖండిస్తూ, కార్మికులు వారికి తగిన బుద్ధి చెప్పాలంటూ పిలుపునిచ్చారు. సమావేశంలో సి హెచ్ భీమ్ రావు, గరిగస్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, మిట్ట సూర్యనారాయణ, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ రావు, వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ



వాంకిడి, సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి ) : వాంకిడి మండలం లోని తేజాపూర్ గ్రామంలో ఇందిరమ్మ నిర్మాణపనులకు భూమి పూజ చేసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదవారికి ఇండ్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏకానంద్, వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సెల్వట్కర్ పేంటు, పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# గోదావరి నదిలో నీటి ప్రవాహాన్ని తనకి నిర్వహించిన కలెక్టర్!

మంచిర్యాల రూరల్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) ఎగువ ప్రాంతాల నుండి గోదావరి నదిలో నీరు చేరుతున్న దృష్ట్యా నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోన్ని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీర ప్రాంతాన్ని మండల తహసిల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలలో వర్షం కురుస్తున్నందున ప్రాజెక్టుల నుండి వరద నీరు గోదావరి నదిలోకి చేరుతుందని,ఈ నేపథ్యంలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.ఇందు కొరకు పోలీస్, మున్సిపల్ శాఖల నుండి సిబ్బందిని నియమించి గోదావరి నది తీర ప్రాంతంలో నీటి పరిస్థితిని పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు.అనంతరం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళ భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని



సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు వితంతువులకు పెన్షన్ పెంచాలంటూ తాసిల్దార్ కు వినతిపత్రం. .

తాండూర్ సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి) వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా



అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం తాండూర్ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వికలాంగులకు వితంతువులకు పెన్షన్ పెంచకుండా కాలం వెళ్ళదీస్తుందని ప్రభుత్వం వెంటనే వికలాంగులకు 6000 వృద్ధులకు 4వేల రూపాయలు పెంచుతూ ప్రతి నెల వారికి అందజేయాలంటూ డిమాండ్ చేశారు ఇప్పటికిప్పుడు నూతనంగా పెన్షన్ కొరకు దరఖాస్తులు చేసుకున్న వికలాంగులకు వితంతులకు వృద్ధులకు సైతం పెన్షన్ మంజూరు చేయించాలని వారు డిమాండ్ చేశారు,.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి జిలకర శంకర్, రత్నం ఐలయ్య,అయిల్ల గణేష్, ఆసరా పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు

## తాండూర్ 108 వాహన ఆకస్మిక తనికి.

తాండూరు సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి తాండూర్ మండల కేంద్రానికి నూతనంగా కేటాయించిన 108 వాహనాన్ని ప్రధాన కార్యాలయ అధికారి



కిషోర్ గారు ఆకస్మిక తనిఖీ చేశారు. వాహనంలో ఉన్న ప్రతి వైద్య పరికరాలను మరియు మందులను క్షుణ్ణంగా పరిశీలించారు. మండలానికి కేటాయించిన 108 వాహనాన్ని అత్యవసర సమయంలో మండల ప్రజలందరూ వినియోగించాలని చెబుతూ సమయానికి మెరుగైన వైద్య సహాయం అందించిన వాహన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యాలయ అధికారి కిషోర్ గారు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సాఫ్మాట్ గారు మరియు జిల్లా సూపర్వైజర్ సంపత్, వాహన సిబ్బంది పైలెట్ అన్నం తిరుపతి, ఈఎంటి శివకృష్ణ పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో ఉచిత నృత్య శిక్షణ

కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను మోక్షిత డాన్స్ అకాడమీ డోంగ్రి సంతోష్ మర్యాదపూర్వకంగా



కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 10 వరకు కాగజ్ నగర్ పట్టణంలోని బాలభారతి ఉన్నత పాఠశాలలో దసరా పండుగ సెలవులలో ఉచితంగా నృత్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ 7వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు 30 రోజులు పాటు నిర్వహించబడనుంది. ఈ క్రమంలో స్కూల్, కాలేజీ ప్రిన్సిపాళ్లకు, విద్యాశాఖ అధికారులకు సహకరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మేడి కార్తీక్, మసాధె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన, డిబేట్ పోటీలలో కిష్టాపూర్ విద్యార్థుల ప్రతిభ

**రాష్ట్రస్థాయి కి ఎంపికైన విద్యార్థులు**

జన్నారం,సెప్టెంబర్16 (ప్రజాజ్యోతి) జిల్లా విద్యాశాఖ మరియు హైదరాబాద్ భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో



నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన మరియు డిబేట్ పోటీలలో మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, గైడ్ టీచర్ దాముక కమలాకర్ లు తెలిపారు. డిబేట్ పోటీలలో అరవిందరాణి, వర్షిత, త్రివేద లు మొదటి స్థానాన్ని సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారని అలాగే వ్యాసరచన పోటీలలో సాకేత, అక్షిత, రిషిక లు మొదటి స్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, గైడ్ టీచర్ దాముక కమలాకర్, మణెమ్మ లను జిల్లా విద్యాధికారి యాదయ్య, ప్రధానోపాధ్యాయుడు గుండ రాజన్న, సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణమూర్తి, శ్రీనివాసరావు లు అభినందించారు

## కీలక ఖనిజ రంగంలో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడం కోసం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కృషి చేయాలి

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి**

**కర్ణాటకలో బంగారం, రాగి అన్వేషణకు సింగరేణికి లైసెన్సు పత్రాల అందజేత**

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి నుంచి లైసెన్స్ పత్రాలు స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): కీలక ఖనిజ రంగంలో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడం కోసం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కృషి చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ




మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు .సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ చేయడానికి అనుమతిస్తూ జారీచేసిన లైసెన్సులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు అందజేశారు. హైదరాబాద్ లోని టీ హబ్ లో మంగళవారం కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక ఖనిజాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెమినార్ లో వీటిని అందజేశారు. గత మార్చి నెలలో కేంద్ర గనుల శాఖ నిర్వహించిన కీలక ఖనిజాల వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొని 37.75 శాతం రాయల్టీతో కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో 199 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గల బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ పనిని దక్కించుకుంది. దీనికి సంబంధించిన లైసెన్సు, సర్టిఫికెట్లను కేంద్ర మంత్రి శ జి.కిషన్ రెడ్డి నేడు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో కీలక ఖనిజ రంగం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 32 వేల కోట్ల రూపాయలను కేటాయించిందని, కీలక ఖనిజాల అన్వేషణకు వేలంపాటలో విజేతలైన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు . వెంటనే అన్వేషణ పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ తో పాటు తెలంగాణ రాష్ట్ర డిపార్ట్మెంట్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ శాఖ డైరెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి, సింగరేణి డైరెక్టర్ (పి.పి) కె.వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ ఆర్ అండ్ డి కనకయ్య లు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులకు శుభవార్త అధికారుల పీఆర్పీ చెల్లింపుకు ఎట్టకేలకు క్లియర్

మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న అధికారుల పీఆర్పీ ఫైల్ ఎట్టకేలకు క్లియర్ అయింది. కార్మికుల పక్షమే కాకుండా అధికారుల కోసం కూడా మొదటినుండి ప్రభుత్వం ముందు



అంశాన్ని తీసుకువచ్చిన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ , తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ కు అధికారులు , అధికారుల సంఘం కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 'పోషన్ బీ - పడాయి బీ' పై శిక్షణ

తాండూర్ సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పోషన్ బీ – పడాయి బీ ' కార్యక్రమం పై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు . మంగళవారం కిష్టంపేట రైతు వేదికలో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ తరగతులకు బెల్లంపల్లి సిడిపిఓ స్వరూప రాణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నారులకు సరైన పోషణ తో పాటు సరైన విద్యాబోధన చేస్తే వారు శారీరకంగా మానసికంగా ఎదుగుతారన్నారు తక్కువ ఖర్చుతో ఆటవస్తులను తయారు చేసి వాటి ద్వారా విద్యా బోధన చేస్తే పిల్లలు త్వరగా నేర్చుకోగలుగుతారన్నారు అంగన్వాడీ టీచర్లు తమ విధి నిర్వహణను బాధ్యతాయుతంగా నెరవేరుస్తూ ఎప్పటికప్పుడు పిల్లల మానసిక శారీరక ఎదుగుదలపై దృష్టి సారించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు పుష్పలత రమాదేవి స్వరూప రాధిక తాండూర్ మాదారం కాసిపేట సెక్టర్ల అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎస్టిపిపి లేడీస్ క్లబ్ లో ఘనంగా మహిళల హరియాలి తీజ్ పండుగ



మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): ఎస్టిపిపి లేడీస్ క్లబ్ లో హరియాలి తీజ్ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి సుమిధ–శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి శివకుమారి–చిరంజీవి హాజరయ్యారు. తీజ్ పండుగను పురస్కరించుకొని లేడీస్ క్లబ్ మహిళలు రాధ కృష్ణులు, అమ్మవారి వివిధ రూపాలు లక్ష్మీదేవి, ఎల్లమ్మ తల్లి, సేవాలాల్ వంటి మూర్తులను విభిన్న రకాలుగా అలంకరించి పూజించడం జరిగింది. అనంతరం మహిళా మణులకు ఆటలు, తీజ్ క్వీన్ , ఫాషన్ షో ను నిర్వహించారు. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి సుమిధ–శ్రీనివాసులు మాట్లాడుతూ , తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. తీజ్ పండుగ అనేది ప్రధానంగా వివాహిత స్త్రీలు తమ భర్త దీర్ఘాయువు, శ్రేయస్సు కోసం జరుపుకునే ఒక ముఖ్యమైన హిందూ పండుగని తెలిపారు. నూతన లేడీస్ క్లబ్ సెక్రెటరిగా శ్రీమతి నీలిమ ను , శ్రీమతి వరలక్ష్మి, శ్రీమతి భాగ్యలక్ష్మి లను లేడీస్ క్లబ్ కమిటి మెంబెర్స్ గా ఈ సందర్భంగా నియమించారు . తీజ్ క్వీన్ గా శ్రీమతి లహరి ప్రియ , శ్రావణ లక్ష్మి గా శ్రీమతి రజని లు గెలుపొందారు. ఆటలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో శ్రీమతి స్రవంతి– వేణుగోపాల్ , శ్రీమతి నీలిమ–పంతులా గ, శ్రీమతి పద్మ–మోహన్ సింగ్ , ఇతర లేడీస్ క్లబ్ సభ్యులు , మహిళలు పాల్గొన్నారు.

## ఒక పాస్ బుక్ కు ఒక యూరియా బస్తా పంపిణీ

### అసహనం వ్యక్తం చేసిన రైతులు



కాసిపేట సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) కాసిపేట మండల కేంద్రంలోని సహకార సంఘం వద్ద మంగళవారం చేపట్టిన యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమం పోలీస్ బందోబస్తు నడుమ కొనసాగింది. కేవలం 266 బస్తాలు మాత్రమే రావడంతో అధికారులు ఎన్ని ఎకరాలు ఉన్నా ఒక్క పాస్ బుక్ కు ఒక బస్తా చొప్పున పంపిణీ కి ఏర్పాట్లు చేశారు. రైతులు ఉదయం 3 గంటల కు వచ్చి యూరియా కోసం రైతు వేదిక, సహకార సంఘం కార్యాలయానికి చేరుకొని క్యూ కట్టారు వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి రైతు వేదికలో రైతులను కూర్చో బెట్టి లైన్ విధానంలో పాస్ బుక్స్ తీసుకొని ఒక్క పాస్ బుక్ కు ఒకటి చెప్పున బస్తా ఇచ్చే విధంగా రసీదు రాసి ఇవ్వడంతో సహకార సంఘం వద్ద రసీదు చూపిన వారికి బస్తా ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు. రైతులు భారీగా తరలి రావడంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఒక్కో బస్తా మాత్రమే ఇవ్వడంపై రైతులు అసహనానికి గురయ్యారు. ఎన్ని ఎకరాలు ఉన్నా ఒకటే బస్తా ఇస్తే ఎలా సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విడుతల వారీగా వచ్చిన విధంగా రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నామని, మళ్ళీ వస్తాయని, రాగానే సమాచారం ఇచ్చి అందరికీ అందిస్తామని సహకరించాలని ఏవో చల్ల ప్రభాకర్ రైతులకు వివరించారు. ఏఈవో శ్రీధర్, సహకార సంఘం సీఈవో రాజశేఖర్ పాల్గొన్నారు.

## నూతన ఎస్సై సురేష్ కు ఘనంగా సన్మానించి సత్కరించిన

**హెచ్.పీ గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్**



సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ సిహెచ్ సురేష్ కుమార్ కు సిర్పూర్ (టి) హెచ్పి గ్యాస్ డీలర్ మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సే న్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడిన అనం తరం వారిని స్వీట్లు తిని పించి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వారుమాట్లాడు తూ!ప్రజల రక్షణ ధ్యేయం గా జవాబు దారి తనంతో విధులు నిర్వహించి నిరు పేదలకు అండగా సామా న్య మానవునికి తోడుగా మధ్యతరగతి వారికి ధైర్యంగా ఉంటూ ఫ్రెండ్లీ పోలీస్గా ఉంటూ ప్రతి క్షణం ప్రజలకు అందు బాటులో ఉండాలని కోరారు.

## వాంకిడి పోలీసుల ఓవర్ యాక్షన్ అమాయక వాహనా దారుణలకే చలాన్లు



ఆసిఫాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో పోలీసులు అండర్ పాస్ బ్రిడ్జి లోపల వాహనాల తనిఖీలు నిర్వహించారు.అయితే కొందమం దిని వదిలేస్తున్నారు.మరి కొంతమందిని అమాయకంగా ఆసరాగా చేసుకుని చలాన్లు వేయడంతో పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. న్యాయం అందరికీ ఒకేలా ఉండాలని అమాయక వాహనదారులు ఆందోళనలు చెందుతున్నారు. పలుకుబడి, రాజకీయ నాయకుల పిల్లలను ఇట్టే వదులు తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మిగతా అమాయకంగా ఉన్నవారిని అధిలేదు ఇది అంటూ కొంతమంది పోలీసుల వ్యవహార శైలి తీవ్రమైన దుమారం రేపుతోంది. కనీసం అక్కడ మీడియా వ్యక్తులు ఉన్నారని కూడా లెక్క చేయకుండా చలాన్లు వేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్ర స్థాయి స్వర్ణ పతకం సాధించిన కాసిపేట మోడల్ స్కూల్ విద్యార్థి




కాసిపేట సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి) కాసిపేట మండలం లోని తెలంగాణ మోడల్ స్కూల్ కి చెందిన 8 వ తరగతి విద్యార్థి జక్కుల అశ్విన్ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ పోటీల లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి స్వర్ణ పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. జనగామ జిల్లాలోని కూనూర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్–14 విభాగంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అదేవిధంగా సోమవారం పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో బెల్లంపల్లి లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన అండర్–19 వాలీబాల్ పోటీల లో పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థి బి.సాయినాథ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల్లో సత్తాచాటిన విద్యార్థులు జక్కుల అశ్విన్, బి.సాయినాథ్ లను ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, వ్యాయమ ఉపాధ్యాయుడు పి.శ్రీనివాస్ గౌడ్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# గిరిజన హాస్టల్ వర్కర్స్ అందరికీ టైం స్కేల్ ఇవ్వాలి

పెండింగ్ జీతాలు సమాన పనికి సమాన జీతం చెల్లించాలి
నేటి నుంచి సమ్మెబాట పట్టనున్న గిరిజన సంక్షేమశాఖ డైలీవేజ్ వర్కర్స్
సమ్మె నోటీసును జిల్లా కలెక్టర్ కార్యాలయం,
జిల్లా డిటిడివో కార్యాలయం ఏవో లకు ఇచ్చిన జేఏసీ నాయకులు
దుంపల రంజిత్ కుమార్, కొడుప మధునమ్మ




**మంచిర్యాల, 16, సెప్టెంబర్ ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ వర్కర్స్ డైలీ వైస్ వర్కర్స్ యూనియన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా డిటిడివో కార్యాలయం ఏవో లకు జేఏసీ నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు దుంపల రంజిత్ కుమార్ , కొడుప మధునమ్మ లు మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టల్స్లో సుమారు 3 వేల 70 మంది డైలీవేజ్, కాంటినిజెంట్, పార్ట్ టైమ్ తదితర పేర్లతో గత 35 ఏళ్లుగా పనిచేస్తున్నా రన్నారని, పర్మినెంట్ కోసం పోరాడుతున్నారని, పర్మినెంట్ చేయకపోగా ప్రస్తుతం వారి వేతనాలకు తగ్గించారన్నారు. వారిని ఔట్సోర్సింగ్లోకి మార్చే ప్రయత్నం చేస్తున్నారని, ఫలితంగా హక్కులను కోల్పోతున్నారన్నారు. ఈనేపద్యంలో తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆశ్రమపాఠశాలలు, హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీవేజ్, కాంటినిజెంట్, పార్ట్ టైమ్ వర్కర్లందరిని పర్మినెంట్, టైంస్కేల్ చేయాలని, జి.ఒ 64 అమలును నిలిపివేసి పాతపద్ధతిలో జిల్లాకలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలను చెల్లించాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ నేటి ( 17 న) నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా సమస్యలను ఎదుర్కోంటున్నారని, ఆశ్రమ పాఠశాలల హాస్టల్స్ నిర్వాహణలో అనేక ఇబ్బందులు వస్తున్నా యన్నారు. ఈ నేపధ్యంలో డైలీవేజ్ వర్కర్ల న్యాయమైన సమ్మెకు మద్దతు ఇవ్వాలని, అధికారులు కూడా సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ అధికారులపై ఒత్తిడి తేవాలని తద్వారా సమ్మె విరమింపచేసి విద్యార్థుల, ఉపాధ్యయుల, హాస్టల్ వెల్ఫేర్ అధికారుల సమస్యల పరిష్కారానికి సహకారాన్నిఅందించాలని కోరుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో చల్లూరి దేవదాస్ సీఐటీయూ జిల్లా నాయకులు,భీమయ్య,భీంరావు, లక్ష్మణ్, లక్ష్మి,భాగ్య, సత్తక్కలలిత సంధ్య శకుంతల, హాస్టల్ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ





**...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి:** జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తో కలిసి రైతులతో మాట్లాడారు. వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భీమవరం మండలంలో గత సంవత్సరం 14 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించబడిందని, ఈ సంవత్సరం ఇప్పటికే 11 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా మండలంలో అవసరం ఉన్న ప్రకారం 3, 4 రోజులలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలాఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు అందించిన జిఎం రాధాకృష్ణ..



**మందమర్రి , సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా లోని జీఎం కార్యాలయంలో క్రీడాకారులకు జిఎం ఎన్.రాధాకృష్ణ క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం క్రీడలను ప్రారంభించారు అని అన్నారు. ఏరియాలోని క్రీడాకారులకు అవసరమైన దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, అధికారులు కార్తీక్, రవి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు బలవన్మరణం..



**మందమర్రి , సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):** మందమర్రి అనారోగ్య సమస్యలతో వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాలు మేరకు దీపక్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న పిట్టల లక్ష్మీ 65 గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు. కొంతకాలం క్రితం లక్ష్మీ పెద్ద కుమారుడు అనారోగ్యంతో మృతి చెందగా లక్ష్మీ తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలిపారు. ఇటీవల కిడ్నీ సమస్యలతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున నీటి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలు కుమారుడు రమేష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు



**తాండూర్ సెప్టెంబర్ 16( ప్రజాజ్యోతి)** మోక్షగుండం విశ్వేశరయ్య జయంతి సోమవారం సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ తాండూర్ వాసవి వనిత సింధూర్ క్లబ్ ఆధ్వర్యంలో తాండూర్ మండల కేంద్రంలో ఇంజినీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని హౌసింగ్ ఏఈ నక్కల కావ్య పంచాయతీ రాజ్ ఏఈ తూర్పటి సాయి లత లకు పూల మొక్కలు అందించి శాలువాతో సన్మానం చేసి జ్ఞాపకాలు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ జిల్లా కార్పోరేటివ్ వైస్ చైర్మన్ వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎస్ సంతోష్ కుమార్ వాసవి క్లబ్ అధ్యక్షులు మధుసూదన్ మాజీ అధ్యక్షులు కాసం భాస్కర్ వాసవి వనిత సింధూర్ క్లబ్ కార్యదర్శి మాధురి కోశాధికారి కల్పన సభ్యులు సాయి కృష్ణ పుల్లూరి సంతోష్ కాసం సునీత లింగ సంతోషిని బోనగిరి స్పందన కాసనగొట్టు సాయి కృప కొంకుముట్టి సాహితి చిలువేరు సునీత తదితరులు పాల్గొన్నారు


## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అండర్ 14 బాల్ బాడ్మింటన్ విజేత అదిలాబాద్ బాలుర జట్టు



**రెబ్బెన సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్** ఈనెల తేది 13 /9/2025 నుండి 14/9/2025 వరకు జనగామ జిల్లా కోనూరు గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో ఈరోజు ఫైనల్ మ్యాచ్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ బాలుర జట్టు నల్గొండ పైన 35-25,35,30 తేడాతో గెలిచి టైటిల్ సాధించారని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి ఎస్, తిరుపతి తెలిపారు, గెలిచిన అమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు, కొత్తపల్లి శ్రీనివాస్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలింపిక్ వర్కింగ్ అధ్యక్షులు, ఆర్,నారాయణ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సేపక్ తక్ర ప్రధాన కార్యదర్శి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, షార్ప్ స్టా ర్ బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు వి, మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, ఎం, వెంకటేశ్వర్లు, కోశాధికారి, యు, శంకర్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బాల్ బాట్మెంటన్ జాయింట్ సెక్రెటరీ, ఎల్, హరిలాల్, పి, ఈ, టి, భాస్కర్,, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆర్, వి, రామకృష్ణ జి, మల్లేష్ కే, మల్లేష్ రెడ్డి, సతీష్ లింగారెడ్డి పి సదానందం పి సాంబయ్య జి శ్రీధర్ వి సతీష్ చిన్ని తౌ పిక్ అహ్మద్ సీనియర్ క్రీడాకారులు కే నరేష్, దిలీప్, గోపాల్, శ్రీకాంత్ అభినందనలు తెలిపారు

## అనారోగ్యంతో మృతి చెందిన ఫోటో గ్రాఫర్ కారం సంతోష్ కుటుం బాన్ని

### ఆర్థిక సాయం చేసి అండగా నిలిచిన సిర్పూర్(టి) ఫోటో వీడియో గ్రాఫర్లు



సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి ప్రతినిధి కబీర్ అహ్మద్:

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండ లం శివాపూర్ గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ కారం సంతోష్ అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం మృతి మృతి చెందిన కాలం సంతోష్ కుటుంబా నికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. సిర్పూర్(టి)ఫోటోవీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అందరు కలిసి సంతోష్ భార్య, ఇద్దరు పిల్లలకు ఆర్థిక సహాయం అందించారు.అదేవిధంగా పిల్లల భవిష్యత్తు కోసం పోస్టాఫీసులో డబ్బులు జమ చేసి బాండ్ రూపంలో ఈరోజు కుటుంబానికి అం దజేశారు.ఫోటో వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ! మేము ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్య లు రాజుకుమార్, వేణు, భరత్, రాజు, కరణ్, కంపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాలు..



**మందమర్రి , సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలోని ఎ.ఐ.టి.యు.సి కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను కమ్యూనిస్టు పార్టీ నాయకులు, గుర్తింపు సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయం ఎదుట సిపిఐ జెండాను పట్టణ కార్యదర్శి దుర్గరాజు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు భీమనాధుని సుదర్శన్, బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణలు మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు గ్రామ మండల కేంద్రాల్లో రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి కోసం వెట్టి చాకిరి బ్రతుకుల విముక్తి కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం జరిగిందని అన్నారు. భూమి లేని నిరుపేదలకు పది లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసినట్లు తెలిపారు. పోరాట సమయంలో 4,500మంది యోధులు ప్రాణాలు అర్పించారు అని అన్నారు. అమరవీరుల త్యాగాలకు గుర్తుగా వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వారోత్సవాల ముగింపు సభ 17వ తేదీన హైదరాబాద్ లోని రవి నారాయణ రెడ్డి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి రాజేశం, జెట్టి మల్లయ్య, బియ్యాల పద్మ, శర్మ, కుమారస్వామి, సుదర్శన్ రెడ్డి, రమణ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు..

## పెన్షన్ల కోసం ఎదు రుచూస్తున్న అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలి

ప్రస్తుతం పింఛన్ పొం దు తున్న లబ్ధిదారులకు పెన్షన్ పెంచాలని

దయాలసిస్ పేషెంట్లకు ప్రతి నెల15000 పెన్షన్ ఇవ్వాలని తాహసిల్దార్ కు

వినతి పత్రం సమర్పిం చిన రాష్ట్ర నాయకులు చంద్రగిరి సుదర్శన్ మాదిగ, ఇస్మాయిల్



**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 16ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీ ఎస్ మండల నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షన్ దారుల ధర్నాలో వికలాంగులు,ఒంటరి మహిళలు,వయవృద్ధులు బీడీ కార్మికులు,డయాల సిస్ పేషెంట్లు,పాల్గొని వి వాంట్ జస్టిస్,నూతన పెన్షన్లు అమలు చేయాలి, డయాలసిస్ పేషెంట్లకు 15 వేల పెన్షన్ కల్పించాలని, అదేవిధంగా ప్రస్తుతం పిం ఛన్ పొందుతున్న లబ్ధి దారులు,వికలాంగులకు 6000, వృద్ధులకు 4000 రూపాయలు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ని వెంటనే నెరవేర్చాలని నినాదాలు చేస్తూ ఉండగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రగిరిపాల్గొని వారికి మద్దతు పలికారు.అనంత రం,మహమ్మద్ ఇస్మాయి ల్, తో కలిసి చంద్ర గిరి సుదర్శన్ మండల కేంద్రా నికి చెందిన వికలాంగు లు,వృద్ధులు,ఒంటరి మహిళలు, %శ్రీ%డయా లసిస్ పేషెంట్లల సమస్యలను తెలుసుకొనిమాట్లాడుతూ! డయాలసిస్ పేషెంట్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 15 వేల రూపాయల పెన్షన్ లు మంజూరు చేసి వారిని తక్షణమేఆదుకోవాలని, అర్హులై ఉండి గత పది సం వత్సరాల నుండి నూతన పెన్షన్లు అమలు చేయక పోవడంతో ఎంతో మంది ఎదురు చూస్తున్నారని ప్ర తి ఒక్కరిని నూతన పింఛ న్లు మంజూరు చేసి వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభు త్వం ఆదుకొని అండగా నిలవాలని అదేవిధంగా

ప్రస్తుతం పింఛన్లు పొందు తున్న వికలాంగులకు, 6000 రూపాయలు, వయోవృద్ధులకు,4000 రూపాయలు వెంటనే అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవే ర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఆర్.ఐ వినతి పత్రం సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో నూతన పెన్షన్ దారులు, డయాలసిస్ పేషెంట్లు, ప్రస్తుతం పింఛన్ పొందు తున్న లబ్ధిదారులు,విక లాంగులు, వయవృద్ధులు, ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# నాకు పలుకుబడి నేనొక్క రాజకీయ నాయకుడి కొడుకునై ఉంటే వదిలే వారేమో!

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** రానురాను దేశంలో సక్రమంగా నిజాయితీగా పనిచేసిన ఉద్యోగులు కనుమరుగు అవుతుంటే గుండె రోజురోజుకు తరుక్కు పోతుంది.ఒకప్పుడు పోలీసులు అంటే ధైర్యం కుటుంబంలో ఒక తండ్రిగా మందలించి మరి ఇలా కాదు అలా న్యాయం అందరికీ చేసేవారు.అది అస్సలు కొందరిలో కనిపించక పోవడంతో అమాయకులు బలి అవుతున్నారనే చెప్పాలి. పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుంటారు. ఎక్కువగా ఎస్సై,సిఐ లేనప్పుడే కింది స్థాయి పోలీసులు సామాన్యులపై వారేదో కలెక్టర్ కంటే ఎక్కువగా ఈ సామాన్య ప్రజలు వారికిందు బానిసలుగా అన్నట్లుగా ప్రవర్తిస్తారు. ఇది కొందరిలో మాత్రమే ఉంటుంది. పైస్థాయి అధికారులకు తెలిస్తే మందలించి వదిలేస్తారు. అలా అని వారి బుద్దులు మాత్రం పోవు అంటారు.వారిలోని ఉద్యోగులు పోలీసులు అంటే రక్షణ కల్పించే భటులు ఈ పదానికి అర్థం లేకుండా కొందరు పోలీసులు అంటే కొందరికే అందరికి కాదని తామే చేసేది న్యాయం ధర్మం అని భావిస్తారు. ఒకప్పుడు ఉద్యోగులు ప్రతి యొక్క సామాన్య ప్రజల నుంచి కోటీశ్వరులకు సైతం సమన్యాయం చేసేవారని అప్పటి పెద్దలు చెబుతారు. ఇప్పుడు అలా లేదు పలుబడి రాజకీయాల్లో నాన్నో బందువునో ఉంటే చాలు ఏదైనా ఇట్టే పని అవుతుందని పుకార్లు కొన్ని వెలుగులోకి వస్తున్నాయి. తెలిసిన వాళ్ళు ఉన్నోళ్లు పలుబడి, రాజకీయల్లో మంచి పేరున్న ఫ్యామిలీ ఐ ఉంటే చాలు ఏదైనా ఇట్టే పని అవుతుందని అది పోలీసులు చలాన్లు విధిస్తున్నారని ఒక సామాన్యుడు వెళ్తే అతన్ని ఆపి రూల్స్ అడిగిన పోలీసులు మరో వ్యక్తికి సలామ్ చేసి వదిలేయడం చూసి సామాన్యుల గండె ఆవిరి అయింది.నాకు పలుకుబడి నేనొక్క రాజకీయ నాయకుడి కొడుకునై ఉంటే వదిలే వారేమో!నంటూ ధీమని వ్యక్త పరిచారు.ఇదిలావుండగా అక్కడే నిరంతరం ప్రజల సమస్యలను ప్రపంచానికి,ప్రభుత్వానికి చేరవేసే మీడియా వ్యక్తిని దళితుడు అంటూ మేము ఇంతే మా ఇష్టం వచ్చిన కాళ్ళకి చలాన్లు వేస్తాము అన్న రీతిలో అక్కడి కొందరు



పోలీసుల వ్యవహార శైలీ స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం రేకెత్తించింది. కాగ వాంకిడి పీఎస్ కి కొంతమంది పోలీసులు కొత్తగా వచ్చి తమ దూకుడిని ఎక్కువగా సామాన్యులపైనే ప్రతాపం చూపుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని అండర్ పాస్ బ్రిడ్జి వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.అయితే కొందరిని వదిలేసి, అమాయక వాహనదారులపై చలాన్లు విధించడం స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుకుబడి ఉన్నవారిని వదిలేయడం, సాధారణ ప్రజలపైనే చర్యలు తీసుకోవడం అన్యాయమని ప్రజలు ఆరోపిస్తున్నారు.పలుబడి, రాజకీయం ఇతర ఉన్నోళ్లంతా ఇద్దరేసి పోయిన ఆపని,సామాన్యులు ఒక్కడే పోయిన అది ఏది ఇది ఏది అడగడం వెనుక ఆంతర్యం ఏమిటో అనేది గమనార్హం. దీనిపై ఉన్నతాధికారులు జిల్లా పోలీసు బాస్ తక్షణమే చర్యలు తీసుకోవాలని సామాన్య వాహనదారులకు సమానంగా చట్టప్రకారం న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. దీనిపై స్థానిక ఎస్సై సైతం స్పందించాల్సి ఉంది.మరి ఈ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరికి సమన్యాయంగా వాహనాలు తనిఖీలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

## ఆదిలాబాద్ కు చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంగళవారం సాయంత్రం జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ షబ్బీర్ అలీ చేరుకున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీని పెన్ గంగా గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్కలు అందించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఘనంగా స్వాగతం పలికారు.



# నేటి నుండి అక్టోబర్ 16 వరకు జిల్లాలో 8వ రాష్ట్రీయ పోషణ్ మహ్

అందరూ భాగస్వాములు కావాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో నేటి నుండి అక్టోబర్ 16 వరకురాష్ట్రీయ పోషణ్ మహ్ 8వ సంచిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ 2025 కు సంబంధించి జిల్లా కలెక్టర్ రాజర్షి షా తన క్యాంప్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్%-% 2025లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి, అక్టోబర్ 16 వరకు కార్యక్రమాలు నిర్వహణకు పలు సూచనలు, సలహాలు చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకునే రాష్ట్రీయ పోషణ్ మాహ్ యొక్క 8వ సంచిక ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరగనుందనీ, ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ, ఆధ్వర్యం లో వివిధ కమ్యూనిటీ సెన్సిటైజేషన్ కార్యకలాపాలు చేపట్టబడ్డాయన్నారు.ఈ సంవత్సరం పోషణ్ మాహ్ క్రింది ముఖ్య అంశాలపై దృష్టి సారించనుం దని, ఊబకాయాన్ని నివారించ డం,చక్కెర, ఉప్పు , నూనె విని యోగాన్ని తగ్గించడం పై అవగాహన కల్పించటం. ప్రారంభ బాల్య సంరక్షణ %ం% విద్య (ఈ సి సిఈ), "పోషణ్ భీ పఢాయ్ భీ (పిబిపిబి)"చిన్నారుల శారీరక, మానసిక



అభివృద్ధికి సరైన పోషణతో పాటు విద్యా మౌలికత ను మెరుగుపరచడం. శిశు చిన్నపిల్లల ఆహారం (వైసిఎఫ్) పద్ధతులు 6 నెలల నుంచి 2 సం వత్సరాల చిన్నారుల ఆహార పు అలవాట్లను ప్రోత్స హించ డం. పురుషుల-స్ట్రీమింగ్ పోషణ అంశాల్లో పురుషుల భాగ స్వామ్యాన్ని పెంపొందించడం. అట్టడుగు వర్గాల సాధికారత, స్వయం సమ్మృద్ధి కోసం సామాజిక చైతన్యం. కన్వర్జెంట్ చర్యలు, డిజిటలైజేషన్ వంటి అంశాలపై వివిధ శాఖల సమన్వయంతో సేవల అందుబాటు, మెరుగుపరచడం, డిజిటల్ సాధనాల వాడకాన్ని ప్రోత్స హిం చడం.ఈ కార్యక్రమాల ద్వారా పోషణపై సుదీర్ఘమైన, స్థిరమైన మార్పు తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహించడం జరుగు తుందని, పోషణ్ మాహ్ కార్య క్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యం లో ఆరోగ్య %ం% కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ "స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్" అనే కీలకమైన ఆరోగ్య ప్రచారాన్ని ప్రారంభిస్తోంది, ఇది సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2025 వరకు గాంధీ జయంతి రోజున ముగుస్తుంది. ఈ అభియాన్ ద్వారా మహిళల ఆరోగ్యం సాధికారత జాతీయ పురోగతికి కేంద్రీకృతమై ఉందని, ప్రధానమంత్రి మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో దీనిని జాతీయంగా ప్రారంభిస్తారు. ఇది మహిళా %ం% శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పాటించే "పోషణ్ మాహ్"తో సన్నిహితంగా పనిచేస్తుంది. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నిర్వహించే ఆరోగ్య శిబిరాల ద్వారా ఆరోగ్య సేవల సంతృప్తిని సాధించడం అభియాన్ లక్ష్యం. ఈ శిబిరాలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (ఏఏఎం ఎస్ ఎస్హెచ్ సిలు / పి హెచ్ సి లు / యు పి హెచ్ సి లు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సిహెచ్ సి లు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్ సి లు) మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యుపిహెచ్ సి లు) సహా దేశవ్యాప్తంగా ఉన్న ఇతర ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో నిర్వహిస్తారు. బుధ వారం ప్రారంభ రోజున జిల్లా లో మెగా క్యాంప్‌తో సహా సుమారు 3500 స్పెషలిస్ట్ క్యాంపుల లక్ష్యం ప్రణాళిక చేయబడింది, దీని ఫలితంగా రాష్ట్రంలో 33 మెగా క్యాంపులు నిర్వ హించబడతాయి. జిల్లా వారీ క్యాంపు కేటాయింపుల వివరాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ మిల్కా, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి మాజీ నేతలు

**ఆరేళ్ల సస్పెన్షన్ ఎత్తివేత**

**కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన పిసిసి చీఫ్**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** గత 20 నెలల క్రితం పార్టీ నుం చి సస్పెన్షన్ గురైన నేతలుఎట్ట కేలకు సొంత గూటికి చేరు కు న్నారు. మాజీ పిసిసి ప్రధాన కా ర్యదర్శి గండ్రత్ సుజాత, మా జీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి లు సొంత గూటికి చేరుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ సీనియర్ నాయకులను వి స్మ రిస్తోందని ఆగ్రహం వ్యక్తం చే స్తూ తాము దరఖాస్తు చేసుకు న్న అసెంబ్లీ ఎన్నికల్లో తమకు కాదని అప్పుడే పార్టీలోకి వచ్చి న నాయకునికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని పార్టీ పై అలక చెంది స్వతాగా గత ఎమ్మెల్యే ఎన్నిక ల బరిలో నిలిచారు. పార్టీ హె చ్చరికలు జారీ చేసినప్పటికీ ఏ మాత్రం ఖాతరు చేయకుండా వారు స్వతంత్రంగా ఎన్నికల బ రిలో నిలిచారు. దీంతో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పా ల్పడుతున్నారని భావించి అ ప్పట్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారిపై సస్పెన్షన్ వేటు వేసింది. వారిపై ఆరేళ్లపాటు సస్పెన్షన్ వేటు వేసింది. దీంతో వారు గ త 20 నెలలుగా పార్టీకి దూరం గా ఉన్నారు. అయినప్పటికీ మధ్యలో వారు తిరిగి కాంగ్రెస్ పా ర్టీలో చేరేందుకు తీవ్ర ప్రయ త్నాలు చేశారు. అయినప్పటికీ స్థానిక పార్టీ నాయకులు వ్యతి రేకించడం, ఆందోళన వ్యక్తం చే యడం వల్ల చివరి క్షణంలో వా రి చేరిక వాయిదా వేశారు. అ యితే గత 20 నెలలుగా పార్టీకి దూరంగా ఉన్న నాయకులను తిరిగి పార్టీ అక్కున చేర్చుకుం ది. అదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు గండ్రత్ సుజాత, సాజిద్ ఖాన్, అల్లూరి సంజీవ రెడ్డి లను తిరిగి పార్టీలోకి ఆ హ్వానించారు మంగళవారం హై దరాబాదులో పిసిసి చీఫ్ మ హేష్ కుమార్ గౌడ్ నివాసం లో గండ్రత్ సుజాత, సాజిద్ ఖాన్, సంజీవరెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. సస్పెన్షన్ వేటు పడ్డ సీనియర్ నేతలను తిరిగి పార్టీలో చేర్చు కోవాలని ఏఐసిసి సెక్రెటరీ, తె లంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనా క్షి నటరాజన్ ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తిరిగి సీని యర్లను సొంత గూటికి ఆహ్వా నిం చినట్లు తెలుస్తోంది. వీరి చేరిక వల్ల అదిలాబాద్ అసెం బ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాసరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. సీనియర్ నేత ల ను పార్టీలోకి చేర్చుకోవడం వ ల్ల మరికొందరు నేతలు కూడా వసంతృప్తిని వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు మహ మ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కాం గ్రెస్ నేతల అభ్యర్థన మేరకు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తిరిగి పార్టీలో చేర్చుకోవ దం పట్ల ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐ కమాండ్ సస్పెన్షన్ వేటు ను తొలగించి పార్టీలోకి ఆహ్వానిం చడం తాము సొంత గూటికి వచ్చినట్లుగా ఉందని సాజిద్ ఖాన్, సుజాతలు తెలిపారు.

# విడీసీల ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధం

**విడిసిల అక్రమాల పై కఠిన చర్యలు తప్పవు**

**ఇప్పటివరకు 16 కేసులను నమోదు**

**జైనథ్ మండలం ఆనందపూర్ లో ఇసుక వేలం ఏర్పాట్లు చేసి నందుకు విడిసి లోని ఎనిమిది మంది సభ్యులపై కేసు నమో దు**

**చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే**

**విడిసిల అక్రమ వసూళ్లకు, దందాలకు, సెటిల్మెంట్లకు అవ కాశాలు లేవు**

**ప్రజలు వీడీసీల వల్ల ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వయం త్రాంగాన్ని సంప్రదించాలి**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధి కమిటీలు ప్ర జలకు భారంగా, ప్రజల వద్ద న్యాయస్థానాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని సంప్రదించ కుం డా గ్రామ అభివృద్ధి పేరుతో వ సూలు చేయడం చట్ట వ్యతి రే కమని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గ్రా మ అభివృద్ధి పేరుట అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారంగా కేసులు నమో దు చేయబడతాయని, అం దులో భాగంగానే ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో ఇప్ప టివరకు 16 కేసులను నమో దు చేయడం జరిగిందని తెలి పారు. గ్రామాలలో బెల్ట్ షాపు లను, కళ్ళు దుకాలను, ఇసుక తవ్వకాలకు అనధికారికంగా అనుమతులు ఇవ్వడం వీడీసీ లకు అర్హతలు లేవని స్పష్టం చే శారు. వారి అనుమతితో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వ హించే వారిపై, విడీసీ లపై కేసు లు నమోదు చేయబడతాయ ని హెచ్చరించారు. ఎవరైనా గ్రామ అభివృద్ధి కమిటీ వలన ఇబ్బందులు ఎదుర్కొనే వారు దగ్గరలో ఉన్న తమ పోలీస్ స్టే షన్లను సంప్రదించాలని, భవి ష్యత్తులో అసాంఘిక కార్యక లాపాలకు ఎలాంటి బహిష్కర ణలకు, వసూళ్ల దందాలకు వీ డీసీలు పాల్పడిన యెడల క చ్చితంగా చట్ట ప్రకారం చర్య లు తప్పవని తెలియజేశారు.

ఇప్పటివరకు ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో 16 కేసుల నమోదు కాగా అందులో జైనథ్ సర్కిల్ పరిధిలో పది కేసులు, బోథ్ సర్కిల్ పరిధిలో 2 కేసు లు, ఆదిలాబాద్ రూరల్ సర్కి ల్ పరిధిలో 4 కేసులో నమోదు చేయడం జరిగిందనితెలిపారు.

తాజాగా మంగళవారం జైనథ్ మండలం ఆనందపూర్ గ్రామా నికి చెందిన 8 మంది పై కేసు న మోదు చేయడం జరిగిందని, ఇసుక వేలంపాటకు ప్రయ త్నించడం కారణంగానే వీరిపై ఎక్స్టార్షన్ కేసు నమోదు చే యడం జరిగిందని తెలిపారు.

## బినామీ పేరున అక్రమ భూములు

**చెన్నూరు సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి)** చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహించే ఓ కీలక రెవెన్యూ అధికారి బినామీ అక్రమ లావాదేవీల సునామీ సృష్టిస్తున్నాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఐదున్నర ఎకరాల మేర బిలాదాఖలా, అసైన్డ్ భూములను ఓ కీలక రెవెన్యూ అధికారి బినామీగా పేరుగాంచిన రాజు అనే వ్యక్తి పేరున పట్టాలు మారడం స్థానికంగా అనుమానాలకు తావిస్తోంది. చెన్నూరు పట్టణ శివారులోని సర్వే నెంబరు 867/2/3, 869/2/1/1/1, 869/2/2 వంటి ప్రభుత్వ నెంబర్లలో గల కోట్లాది రూపాయలు విలువ చేసే అసైన్డ్ భూములు పట్టాలుగా మార్చారు.? సర్వే నెం 867లో బిలాదాఖలా రూపంలో గల దాదాపు 8ఎకరాల భూమికి పట్టాగా మార్చేందుకు గానూ, దాదాపు రెండెకరాల భూమిని బహుమతిగా పొందడంతో పాటు మరో అక్రమ లావాదేవీల్లో సర్వే నెం 869లో గల 3ఎకరాల 10గుంటల అసైండ్ భూమిని కీలక రెవెన్యూ అధికారికి బినామీగా వ్యవహారిస్తున్న మంచిర్యాలకు చెందిన రాజు అనే వ్యక్తిపై పట్టా రూపంలో మారడంపై స్థానికంగా విమర్శలు వెళు ్లవెత్తుతున్నాయి. గతకొద్ది నెలలుగా చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నప్పటికీ, కలెక్టరేట్ కార్యాలయంలో పలువురు కీలక అధికారుల అండదండలు ఉండడంతోనే చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారి అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఓఎస్డిగా వెళ్లేందుకు అట్టి అధికారి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడని, చెన్నూరు రెవెన్యూ కార్యాలయంలోనే అనేక అక్రమాలకు పాల్పడుతూ బినామీల పేరున కోట్లాది రూపాయల సొమ్ములు కూడబెట్టిన అతగాడు మంత్రికి ఓఎస్డిగా వెళ్తే మచ్చలేని మంత్రికి తలవొంపులు తప్పవని, మంత్రిని మభ్యపెట్టి మరెన్నో అక్రమాలకు పాల్పడే అవకాశం లేకపోలేదని ఇప్పటికైనా అట్టి అధికారి చేసిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.